

హనుమాన్ ఆలయాన్ని దర్శించుకుంటున్న భువనగిరి ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి

హనుమాన్ ఆలయంలో ఎంపీ పూజలు

చంపాపేట, జూన్ 4(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలో ధ్యానాంజనేయస్వామిని మంగళవారం భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఓట్ల కౌంటింగ్ కోసం వెళ్లే ముందు ఆయన స్వామి వారి సన్నిధిలో మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనం అందించి స్వామి వారి ప్రసాదాలు అందజేశారు. ఎన్నికల ఫలితాల్లో భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్‌రెడ్డి లక్షా95వేల మెజార్టీతో గెలుపొందడం పట్ల ఆలయ మాజీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బసిగూడెం జంగారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బసిగూడెం సోమనాథ్‌రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు



ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న మధుసూదన్‌రెడ్డి

హయత్‌నగర్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): భువనగిరి కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుడిగా భారీ మెజారిటీతో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపొందడంతో తుర్కయంజాల్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేస్తూ కాంగ్రెస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.

ఎన్నికలు ఏవైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే



మాట్లాడుతున్న శ్రీనివాస్‌గుప్తా

వనస్థలిపురం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఎన్నికలు ఏవైనా గెలుపు మాత్రం కాంగ్రెస్ పార్టీదే అని టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. నాగోల్‌లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మీద నమ్మకంతో రాష్ట్రంలో ఎనిమిది పార్లమెంట్ స్థానాల్లో పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించడం హర్షణీయమన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన పార్టీ అభ్యర్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న వెంకట్‌గాంధీ, చంద్రశేఖర్, మురళీధర్‌రెడ్డి

ఏపీలో రౌడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పిన ప్రజలు

- టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకట్‌గాంధీ

వనస్థలిపురం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో రౌడీ ప్రభుత్వానికి ప్రజలు గట్టి బుద్ధి చెప్పి, అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబునాయుడు కూటమికి ఘన విజయం అందించడం చారిత్రాత్మక విషయమని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకట్‌గాంధీ హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి భారీ విజయం సాధించిన సందర్భంగా వనస్థపురం డివిజన్ అధ్యక్షుడు వెలగ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకట్‌గాంధీ హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించి, టపాసులు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీని అన్ని రంగాల్లో సర్వనాశనం చేసిన వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. చంద్రబాబునాయుడు పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమలో టీడీపీ నాయకులు మురళీధర్‌రెడ్డి, సురేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు గద్దె విజయ్ నేత, తదితరులు

టీడీపీ కూటమికి ప్రజలు పట్టం కట్టడం హర్షణీయం

వనస్థలిపురం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమికి ప్రజలు పట్టం కట్టడం హర్షణీయమని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు గద్దె విజయ్‌నేత అన్నారు. ఏపీలో టీడీపీ కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా విజయ్‌నేత ఆధ్వర్యంలో వనస్థలిపురంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు ఏళ్లుగా ప్రజల జీవితాలతో చలగాటం ఆడిన వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమికి జైకొట్టడం గొప్ప విషయం అన్నారు. టీడీపీ నాయకులు దేవినేని చక్రి, భాస్కర్, బాలాజీనాయుడు, వెంకటేశ్వర్‌రావు, దుబాయ్‌రాజు పాల్గొన్నారు.

ఏపీలో టీడీపీ విజయం పట్ల నేతల సంబరాలు

చంపాపేట, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల ఫలితాల్లో టీడీపీ, కూటమి ఘన విజయం సాధించడం పట్ల మంగళవారం రాత్రి చంపాపేటలో టీడీపీ నేతలు సంబరాలు జరుపుకున్నారు. డివిజన్ టీడీపీ అధ్యక్షుడు బైగళ్ల రవీందర్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించి చంపాపేట చౌరస్తాలో టపాకాయలు కాల్చి ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు. టీడీపీ అధినేత, కాబోయే సీఎం చంద్రబాబునాయుడుకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ డివిజన్ ఉపాధ్యక్షుడు సంతోష్‌గౌడ్, నాయకులు ఆరె కృష్ణ, ఆనంద్ నాయుడు, నర్సింహారావు, జమీల్, భిక్షం, సత్యనారాయణ పాల్గొన్నారు.



అబ్దుల్లాపూర్‌మెట్‌లో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ కార్యకర్తలు

అబ్దుల్లాపూర్‌మెట్: ఏపీలో టీడీపీ విజయంతో అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలో టీడీపీ శ్రేణులు, అభిమానులు సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా విజయవాడ జాతీయ రహదారిపై ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు టపాసులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో యెర్రవెల్లి బాలబ్రహ్మచారి, నారం బాబుగౌడ్, తాటిపల్లి వెంకటేశ్‌గౌడ్, నాగరాజుగౌడ్, మంగలిపల్లి మహేష్, నారం శంకర్‌గౌడ్, మందుగుల సతీష్‌గౌడ్, తొర్పునూరి ప్రవీణ్‌కుమార్ గౌడ్, గడ్డమీది దశరథగౌడ్, తొర్పునూరి విష్ణుగౌడ్, సాంబశివగౌడ్ పాల్గొన్నారు.



సరూర్‌నగర్ స్టేడియం వద్ద విజయదరహాసంతో ఈటల రాజేందర్



ఓట్ల లెక్కింపు కేంద్రానికి వస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డి

తొలిరౌండ్ నుంచి ఈటలదే ఆధిక్యం

- ఇండోర్ స్టేడియంలో ఎల్బీనగర్ ఓట్ల లెక్కింపు పూర్తి



ఈవీఎంలో నమోదైన ఓట్లను రాజకీయ పార్టీల ఏజెంట్లకు చూపెడుతున్న లెక్కింపు సిబ్బంది

ఎల్‌బీనగర్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మంగళవారం నాటి ఓట్ల లెక్కింపుతో లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముగిసింది. నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి మొదలైన రాజకీయ వేడి మంగళవారం ఓట్లలెక్కింపు ఫలితాల వెల్లడి వరకు సాగింది. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఎల్‌బీనగర్ సెగ్మెంట్‌లో మే 13న జరిగిన పోలింగ్‌కు సంబంధించిన ఓట్ల లెక్కింపు మంగళవారం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో చేపట్టారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా కేంద్రం పరిసరాలలో భద్రత కట్టుదిట్టం చేశారు. ప్రత్యేక భద్రతా దళాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల సంఘం జారీ చేసిన పాసులు ఉన్న వారిని మాత్రమే లోనికి అనుమతించారు. ఎల్బీనగర్ సెగ్మెంట్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పంకజ పర్యవేక్షణలో ఓట్ల లెక్కింపు నిర్వహణకు అన్ని చర్యలు తీసుకున్నారు. ఎల్బీనగర్ సెగ్మెంట్ పరిధిలోని మొత్తం 6,04,763 ఓటర్లు ఉండగా 2,79,795 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7.30గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించగా 4గంటల వరకు సాగింది. ఓట్ల లెక్కింపు జరుగుతున్నంత సేపు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఏజెంట్లు వారి అభ్యర్థులకు వచ్చిన ఓట్లను లెక్కలేసుకుంటూ ఆత్రుతగా ఎదురు చూడసాగారు. ఎల్బీనగర్ సెగ్మెంట్‌లో జరిగిన ఓట్ల లెక్కింపులో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్ని రౌండ్లలో ఆధిక్యత ప్రదర్శించారు. ఓట్ల లెక్కింపు ముగిసేసరికి ఎల్బీనగర్ సెగ్మెంట్‌లో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు 1,71,683 ఓట్లు లభించగా కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డికి 68,095 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి కేవలం 33,839 ఓట్లు మాత్రమే వచ్చాయి. 2197 మంది ఓటర్లు నోటాకు జైకొట్టారు. ఓట్ల లెక్కింపు పూర్తైన తర్వాత ఎల్బీనగర్ సెగ్మెంట్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పంకజ వివరాలను మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.

ఎల్బీనగర్ సెగ్మెంట్‌కు సంబంధించి రౌండ్ల వారీగా బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు వచ్చిన ఓట్ల వివరాలు

రౌండ్	బీజేపీ	కాంగ్రెస్	బీఆర్ఎస్
1	8,817	2,507	1,559
2	8,970	2,379	1,498
3	10,248	3,160	1,873
4	10,768	3,825	2,568
5	8,069	4,700	1,627
6	7,709	3,189	1,856
7	7,602	3,298	1,761
8	8,473	5,297	2,317
9	8,431	3,521	1,660
10	9,010	4,126	1,994
11	7,500	3,214	1,269
12	7,419	3,544	1,372
13	7,969	3,132	1,384
14	8,118	2,904	1,405
15	6,803	3,419	1,813
16	9,396	3,087	1,633
17	8,386	3,527	1,527
18	8,003	3,857	1,629
19	8,131	2,232	1,174
20	8,884	2,448	1,468
21	3,201	773	509

మలక్‌పేటలో ఎంఐఎంకు 31,390 ఓట్ల ఆధిక్యం

- 22 రౌండ్లలో ఓట్ల లెక్కింపు
- 14 రౌండ్లలో ఎంఐఎం ఆధిక్యత
- 8రౌండ్లలో బీజేపీ ఆధిక్యత



ఎంఐఎం కార్యకర్తలతో మలక్‌పేట ఎమ్మెల్యే బలాల

చాదర్‌ఘాట్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే మలక్‌పేట అసెంబ్లీ నియోజకవర్గంలో పోలైన ఓట్ల లెక్కింపులో ఎంఐఎం ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ 31,390 ఓట్ల ఆధిక్యతను సాధించారు. మలక్‌పేటలో అసదుద్దీన్ ఓవైసీ 76,318 ఓట్లు సాధించగా, తన సమీప ప్రత్యర్థి బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత 44,928 ఓట్లను సాధించి రెండో స్థానంలో నిలిచారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మమ్మద్ వలీ ఉల్లా సమీర్ 9,660 ఓట్లను సాధించి మూడో స్థానంలో నిలవగా, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్ 3089 ఓట్లను సాధించి మూడో స్థానంతో సరిపెట్టుకున్నారు. నోటకు 553 మంది ఓటర్లు ఓటు వేసినట్లు ఎన్నికల అధికారులు ధ్రువీకరించారు. మలక్‌పేట అసెంబ్లీ నియోజకవర్గంలో 3,17,636 మంది ఓటర్లుండగా మే 13న జరిగిన పోలింగ్‌లో 1,35,812 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. పోలైన ఓట్ల లెక్కింపు కోసం అంబర్‌పేటలోని జీహెచ్ఎంసీ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో 14 టేబుళ్లను ఏర్పాటు చేశారు. 22 రౌండ్లలో జరిపిన ఓట్ల లెక్కింపులో 14 రౌండ్లలో ఎంఐఎం ఆధిక్యత సాధించగా, బీజేపీ 8రౌండ్లలో తన ఆధిక్యతను కనబరచుకుంది. మంగళవారం ఉదయం 8గంటలకు ప్రారంభమైన మలక్‌పేట ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్‌లో ఎంఐఎం 939 ఓట్ల ఆధిక్యతను సాధించగా రెండో రౌండ్‌లో బీజేపీ 786 ఓట్ల ఆధిక్యతలో నిలిచింది. మూడో రౌండ్‌లో 2061ఓట్ల ఆధిక్యతను బీజేపీ సాధించగా, నాలుగో రౌండ్‌లో ఎంఐఎం 720ఓట్ల ఆధిక్యతను సాధించి మలక్‌పేటలో తనకున్న పట్టును కాపాడుకునే ప్రయత్నం చేసి ఐదో రౌండ్‌లో 1325 ఓట్ల ఆధిక్యతలో నిలిచింది. ఆరో రౌండ్ లెక్కింపులో మళ్లీ బీజేపీ కేవలం 36 ఓట్ల ఆధిక్యతను సాధించి మళ్లీ తన పట్టును నిలుపుకునే ప్రయత్నం చేసింది. ఏడో రౌండ్‌లో బీజేపీ 189 ఓట్ల ఆధిక్యతను సాధించినప్పటికీ 8వ రౌండ్‌లో ఎంఐఎం ఒక్క మారుగా తన ఆధిక్యతను 5343 ఓట్లకు పెంచుకుంది. ఇక్కడి నుంచి ఎంఐఎం సాధించిన ఓట్ల ఆధిక్యతను బీజేపీ ఏ మాత్రం తగ్గించలేకపోయింది. 9వ రౌండ్‌లో ఎంఐఎం 8984 ఓట్ల ఆధిక్యతను, 10వ రౌండ్‌లో 13,040 ఓట్లకు, 11వ రౌండ్‌లో ఎంఐఎం 17,090 ఓట్లకు, 12వ రౌండ్‌లో ఎంఐఎం 18,894 ఓట్లకు, 13వ రౌండ్‌లో ఎంఐఎం 24,463 ఓట్లకు, 14వ రౌండ్‌లో 25,151 ఓట్లకు, 15వ రౌండ్‌లో 26,127 ఓట్ల ఆధిక్యతకు చేరింది. 16వ రౌండ్‌లో బీజేపీ 504 ఓట్ల ఆధిక్యతను, 17వ రౌండ్‌లో బీజేపీ 1919 ఓట్ల ఆధిక్యతను, 18వ రౌండ్‌లో బీజేపీ 2716 ఓట్ల ఆధిక్యతను, 19వ రౌండ్‌లో బీజేపీ 3130 ఓట్లను ఆధిక్యతను సాధించినప్పటికీ ఎంఐఎం ఆధిక్యతను 17,858 ఓట్లకు తగ్గించగలిగింది. తిరిగి ఎంఐఎం 20వ రౌండ్‌లో తన ఆధిక్యతను 23,479 ఓట్లను పెంచుకోగా, 21వ రౌండ్‌లో ఒక్కమారుగా 29,323 ఓట్ల ఆధిక్యతను సాధించింది. చివరి 22వ రౌండ్‌లో ఎంఐఎం తన ఆధిక్యతను 31,390 కి పెంచుకుని మొదటి స్థానంలో నిలిచింది. మలక్‌పేటలో ఎంఐఎంకు ఉన్న పట్టును లోక్‌సభ ఎన్నికల్లో కూడా చాటుకుంది.

కౌంటింగ్‌లో ఎంఐఎం తరపున ఎమ్మెల్యే బలాల పర్యవేక్షణ

మలక్‌పేట ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి చివరి రౌండ్ ముగిసే వరకు మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల కౌంటింగ్ సెంటర్‌లో ఉండి లెక్కింపును పర్యవేక్షించారు. ఎంఐఎం ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ సాధించిన ఓట్లను లెక్కను వేసుకుంటూ కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపారు. మలక్‌పేట ఓటర్లు ఎంఐఎం పట్ల చూపిన ఆదరాభిమానాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ పని తనమే తమకు గుర్తింపు అనే ఎంఐఎం నినాదంను ఆచరణలో పెడుతూ నిరంతరం ప్రజల్లో ఉంటూ అభివృద్ధి పనులు చేపట్టి వాటిని సకాలంలో పూర్తి చేయడంలో తమ వంతు పాత్రను బాధ్యతగా నిర్వర్తిస్తామని ఎమ్మెల్యే బలాల అన్నారు.



కాంగ్రెస్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు తుర్కయంజాల్ చౌరస్తా వద్ద బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. పార్టీ అధ్యక్షురాలు మంగమ్మ శివకుమార్, కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య, రవీందర్‌రెడ్డి, నాయకులు కుంట గోపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. - హయత్‌నగర్, ఆంధ్రజ్యోతి



రావి నారాయణరెడ్డి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నేతలు

రావి నారాయణరెడ్డికి ఘన నివాళి

అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ కుంట్లూర్ ఆర్ఎస్ఆర్ కాలనీలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట రథసారధి రావి నారాయణరెడ్డి 117 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్‌తో పాటు పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ 700 ఎకరాల సొంత భూమిని పేదలకు పంచిన తొలి భూపోరాటయోధుడని కొనియాడారు. ఆయన స్ఫూర్తితోనే కుంట్లూర్ పరిధిలో మూడు కాలనీలను ఏర్పాటు చేసి ఆయన పేరు పెట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరిసింగ్‌నాయక్, నర్సింహ, అరుణ, ప్రసాద్, నారాయణ, యాదగిరి, వెంకటేశ్, యాదగిరి, నిరంజన్, సైదులు, మహేందర్, దేవమ్మ, చందన, సుజాత, మధు, వినోద్ నర్సింహ పాల్గొన్నారు.

రూ. 15.86లక్షలకు టోకరా..

- మనీ ల్యాండరింగ్ పేరిట వృద్ధుడికి సైబర్ నేరగాళ్ల బెదిరింపు

హైదరాబాద్ సిటీ, జూన్ 4(ఆంధ్రజ్యోతి): మనీ ల్యాండరింగ్ కేసులో మీ పాత్ర ఉందని సైబర్ నేరగాళ్లు బెదిరింపులకు పాల్పడి ఓ వృద్ధుడి ఖాతా నుంచి రూ.15.86లక్షలు కొల్లగొట్టారు. వివరాలిలా ఉన్నాయి. సికింద్రాబాద్‌కు చెందిన 80 ఏళ్ల వృద్ధుడు రిటైర్డ్ ఉద్యోగి. రెండు రోజుల క్రితం రాత్రి గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి మీ మీద అంధేరీ పోలీస్‌స్టేషన్‌లో మనీ ల్యాండరింగ్ కేసు నమోదైందని, రాజ్ కుంద్రా చేసిన రూ. వందలకోట్ల కుంభకోణంలో మీకూ పాత్ర ఉన్నట్లు విచారణలో తేలిందని తెలిపారు. మీపై ఎఫ్ఐఆర్ నమోదైందని, మనీ ల్యాండరింగ్ కేసును సీబీఐకి అప్పగిస్తున్నాం.. మీకున్న మొత్తం ఆస్తులతో పాటు మీ భార్య నగలన్నీ జప్తు చేస్తాం అంటూ బెదిరించారు. ఆ తర్వాత కాల్‌ను సైబర్ క్రైమ్ డిపార్టుమెంట్‌కు బదిలీ చేస్తున్నాం అంటూ నమ్మించి మరో వ్యక్తితో మాట్లాడించాడు. మనీ ల్యాండరింగ్ కేసును త్వరలోనే సీబీఐకి అప్పగిస్తున్నాం. ఈ కుంభకోణంలో మీ పాత్ర ఉందో లేదో తేలంతవరకు మీ ఆస్తులు, మీ భార్య నగలూ జప్తు చేస్తాం అంటూ సుమారు రెండు గంటలకు పైగా కేసు గురించి వివరిస్తూ వృద్ధుడిని భయభ్రాంతులకు గురిచేశారు. మరుసటిరోజు వీడియోకాల్ చేసిన గుర్తుతెలియని వ్యక్తులు సీబీఐ నుంచి మాట్లాడుతున్నట్లు కలరింగ్ ఇచ్చారు. ప్రివెన్షన్ ఆఫ్ మనీ ల్యాండరింగ్ కేసులో మిమ్మల్ని అరెస్టు చేయాల్సి ఉంటుంది అని భయపెట్టారు. మిమ్మల్ని కేసు నుంచి బయట పడేయాలంటే మా ఉన్నతాధికారితో మాట్లాడుకోండి అంటూ నమ్మించారు. అలా బాధితున్ని ముగ్గులోకి దింపిన నేరస్థులు కేసు లోంచి బయటపడేస్తామంటూ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బ్యాంకులో దాచుకున్న డబ్బు అంతా కలిపి మొత్తం రూ. 15.86లక్షలు సైబర్ నేరగాళ్లు కొల్లగొట్టారు. ఆ తర్వాత ఆలోచనలో పడ్డ బాధితుడు ఇదంతా ఏదో పెద్ద కుట్రలా ఉందని అనుమానించి పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసిన సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు టెక్నికల్ ఎవిడెన్స్‌ను సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నగరంలో కనిపించని ట్రాఫిక్

- పలు ప్రాంతాల్లో ఖాళీగా దర్శనమిచ్చిన రోడ్లు
- మాల్స్‌లోనూ పూర్తిగా తగ్గిన సందడి

హైదరాబాద్‌సిటీ, జూన్ 4(ఆంధ్రజ్యోతి): నగరంలో మంగళవారం ట్రాఫిక్ హడావిడి పెద్దగా కనిపించలేదు. దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ జరుతుండటం.. తెలంగాణలో పాటు ఏపీ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాల పై గత కొద్దిరోజులుగా ఉత్కంఠగా ఎదురుచూస్తుండటంతో మంగళవారం ప్రజ లు టీవీలకు అతుక్కుపోయారు. దాంతో నగరంలోని రోడ్లపై పెద్దగా వాహనాల హ డావిడి లేదు. ట్రాఫిక్ ఇబ్బందులు కనిపించలేదు. కూడళ్ల వద్ద ఎలాంటి ట్రాఫిక్‌జామ్ లేకుండా వాహనాలు సాఫీగా సాగిపోయాయి. అత్యవసరం అయితే మా త్రమే రోడ్డుపైకి వచ్చారు. దుకాణాలు, మాల్స్‌లోనూ జనసంచారం పెద్దగా కనిపించకపోవడంతో బోసిపోయాయి. అయితే, సాయంత్రానికి కౌంటింగ్ ముగిసి ఫలితా లు వెలువడటం పూర్తయిన తర్వాత జనం రోడ్లపైకి వచ్చారు. గెలిచిన అభ్యర్థుల మద్దతు దారులు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. దాంతో సాయం త్రం తర్వాత నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ కనిపించింది. మద్యం దుకాణా లు మూసివేయడంతో మందుబాబులు వైన్స్‌షాపుల ముందు దిగాలుగా కూర్చున్నారు.

బీజేపీ శ్రేణుల విజయోత్సవ సంబరాలు



మన్సూరాబాద్‌లో విజయోత్సవాలు జరుపుకుంటున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, బీజేపీ శ్రేణులు

ఎల్‌బీనగర్, జూన్ 4(ఆంధ్ర జ్యోతి): లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ ముచ్చటగా మూడోసారి విజయం సాధించడంతో పాటు తెలంగాణలో ఎనిమిది లోక్‌సభ స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడంతో బీజేపీ శ్రేణులు ఆనందోత్సాహంతో సంబరాలను జరుపుకున్నారు. బాణసంచా కాలుస్తూ మిఠాయిలు పంచిపెట్టారు. విజయం ఖరారు కావడంతో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఎల్బీనగర్ సెగ్మెంట్ ఓట్ల లెక్కింపు కేంద్రమైన సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియానికి చేరుకున్నారు. అప్పటికే అక్కడికి చేరుకున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ఈటలకు ఘనస్వాగతం పలికారు. రాజేందర్‌ను కలిసి పెద్దఎత్తున శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లి వచ్చిన తర్వాత కూడా పార్టీ కార్యకర్తలు ఈటలకు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు. లెక్కింపు కేంద్రం వద్ద విధి నిర్వహణలో ఉన్న పారిశుధ్య కార్మికులతో గెలుపు సంతోషాన్ని పంచుకున్నారు. పారిశుధ్య కార్మికులు ఈటల రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. సరూర్‌నగర్ స్టేడియం బయట రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలిపిన పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున బాణసంచా కాలుస్తు విజయోత్సవాలు జరుపుకున్నారు. అనంతరం ర్యాలీగా ప్రధాన ఓట్ల లెక్కింపు కేంద్రానికి తరలివెళ్లారు. ఈ విజయోత్సవ సంబరాల్లో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు వంగా మధుసూదన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, రంగా నర్సింహగుప్తా, లచ్చిరెడ్డి, జీవన్‌రెడ్డి, చింతల అరుణసురేందర్‌యాదవ్, మాజీ కౌన్సిలర్ కళ్లెం రవీందర్‌రెడ్డి, మల్కాజిగిరి కుమార్, బీజేవైఎం ఉపాధ్యక్షుడు సిల్వేరి అనీల్‌కుమార్, రవీందర్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఎన్‌రెడ్డినగర్‌లో..

వనస్థలిపురం : మల్కాజిగిరి ఎంపీగా ఈటల రాజేందర్ భారీ మెజార్టీతో గెలుపొందడం హర్షణీయమని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. కేంద్రంలో, మల్కాజిగిరిలో బీజేపీ గెలవడంతో బీఎన్‌రెడ్డినగర్‌లో పార్టీ శ్రేణులతో కలిసి కార్పొరేటర్ లచ్చిరెడ్డి టపాసులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు నవకిషోర్‌రెడ్డి, రఘురామ్ నేత, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సరూర్‌నగర్ స్టేడియం వెలుపల బాణసంచా కాలుస్తున్న బీజేపీ నాయకులు



బీఎన్‌రెడ్డినగర్‌లో విజయోత్సవాలు జరుపుకుంటున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి, బీజేపీ శ్రేణులు

ఈటల రాజేందర్ విజయం సాధించడం హర్షణీయం

దేశంలో ఎన్డీయే, మల్కాజిగిరిలో ఈటల రాజేందర్ విజయం సాధించడం హర్షణీయమని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. కేంద్రంలో, మల్కాజిగిరిపై బీజేపీ గెలవడంతో మన్సూరాబాద్‌లోని తన కార్యాలయం వద్ద టపాసులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈటలను భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

హయత్‌నగర్: మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపుపై హర్షం వ్యక్తం చేస్తూ హయత్‌నగర్‌లో పలువురు పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మన్సూరాబాద్, హయత్‌నగర్ డివిజన్లకు చెందిన నేతలు మిఠాయిలు పంచుకున్నారు.

ఐదేళ్ల తర్వాత తెలంగాణలో బీజేపీ ప్రభుత్వమే

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములుయాదవ్
- 'కొండా' గెలుపుతో బడంగ్‌పేట్‌లో బీజేపీ నేతల సంబరాలు



నాదర్‌గుల్‌లో బీజేపీ శ్రేణుల విజయోత్సవ సంబరాల్లో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీరాములుయాదవ్

సరూర్‌నగర్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో రోజురోజుకూ బీజేపీ గ్రాఫ్ పెరుగుతున్నదని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీ మరింత బలీయంగా మారి అధికారం చేపట్టడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి అందెల శ్రీరాములుయాదవ్ అన్నారు. చేవెళ్లలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఘన విజయం సాధించిన నేపథ్యంలో మంగళవారం బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్‌లో బీజేపీ బడంగ్‌పేట్ శాఖ మాజీ అధ్యక్షుడు నిమ్మల శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. టపాకాయలు కాల్చి స్థానికులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరాములుయాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే ప్రజా వ్యతిరేకతను చవి చూసిందని, దాని పర్యవసానమే ఎంపీ ఎన్నికల ఫలితాలని అన్నారు. సీఎం సొంత జిల్లాలోనే తమ పార్టీ అభ్యర్థి డీకే అరుణ గెలిచారని, చేవెళ్లలోనూ గెలిచే అవకాశం లేదని గ్రహించి ఇక్కడ ఇన్‌చార్జి పదవి నుంచి సీఎం తప్పుకున్నారని అందెల ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఇక కనుమరుగేనని, ఆ పార్టీ దుకాణం బంద్ చేసుకోవడం ఉత్తమమని ఆయన సలహా ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడారి జంగయ్యయాదవ్, మహేశ్వరం నియోజకవర్గ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్‌రెడ్డి, బీజేపీ బడంగ్‌పేట్ శాఖ అధ్యక్షుడు సీహెచ్ వెంకట్‌రెడ్డి, నాయకులు మంత్రి మహేశ్‌ముదిరాజ్, తోట ప్రతాప్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, రాఘవేందర్, నాగార్జునబాబు, రవికాంత్‌గౌడ్, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో..

చేవెళ్లలో బీజేపీ అభ్యర్థి కొండా విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు మంగళవారం బడంగ్‌పేట్‌లోని ఉమామహేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయన పేరుపై అర్చన చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరంలో కాషాయ జెండా ఎగురవేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సామ సంజీవరెడ్డి, నడికుడ యాదగిరి, గుర్రం మల్లారెడ్డి, రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, బంగారి ప్రభు, గౌర శ్రీనివాస్ పాల్గొన్నారు.



చేవెళ్లలో కొండా గెలవడంతో బడంగ్‌పేట్ శివాలయంలో ఆయన పేరుపై అర్చన చేయిస్తున్న బీజేపీ నేతలు